

అప్పు కంటే ఎక్కువే

## బ్యాంకులు వసూలు చేశాయి..

హైకోర్టును ఆశ్రయించిన

# విజయ్ మాల్యా

బెంగళూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: విదేశాలకు పరారైన వ్యాపారవేత్త విజయ్ మాల్యా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తాను బాకీపడినదాని కన్నా ఎక్కువ సొమ్మును బ్యాంకులు తన నుంచి రాబట్టుకున్నాయని ఆరోపించారు. తాను బ్యాంకులకు రూ.6,200 కోట్లు బాకీ ఉన్నానని, తన నుంచి రూ.10,200 కోట్లు రాబట్టుకున్నాయని తెలిపారు. తనతోపాటు, యునైటెడ్ బ్రీవరీస్ హోల్డింగ్స్ లిమిటెడ్ (యూబీహెచ్ఎల్, ప్రస్తుతం లిక్విడేషన్‌లో ఉంది), ఇతర సర్టిఫికెట్ రుణగ్రస్థుల నుంచి రాబట్టుకున్న సొమ్ము వివరాలను తెలియజేయాలని కోరారు. తన నుంచి రూ.14,000 కోట్లు రాబట్టినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు తెలిపారని చెప్పారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ, బ్యాంకులకు నోటీసు జారీ చేసింది. ఈ నెల 13 నాటికి సమాధానం చెప్పాలని ఆదేశించింది. మాల్యా ఈ పిటిషన్‌ను ఈ నెల 3న దాఖలు చేశారు.



వలసదారులను తిప్పి పంపడం

# కొత్తేమీకాదు

- ఏళ్లుగా అక్రమ వసలదారులను పంపిచేస్తున్నఅ మెరికా
- ఇది మన దేశానికే కాదు..అన్ని దేశాలకు వర్తిస్తుంది
- రాజ్యసభలో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటన
- వలసదారులకు బేడీలు వేశారని విపక్ష ఎంపిల ఆందోళన

2వ పేజీలో...



అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని

# కాంగ్రెస్

2వ పేజీలో...

- ఓట్ల కోసం జైభీమ్ నినాదాలు చేస్తోంది
- అంబేడ్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలు చేసింది
- రాజ్యసభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు..



స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా

# దూసుకెళ్లాలా

2వ పేజీలో...

- బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించంది
- సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పకోండి
- సిఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు.



కీలక నిర్ణయాలకు..

## ఏపీ ప్రభుత్వం

# ఆమోదం

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆసక్తి కర నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈఏపి ప్రాజెక్టులు మినహా ఏపి సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండర్ల పరిమితి పెంపు కోసం నిభందనల సవరణ కోసం కేబినెట్ లో చర్చించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

కులగణనపై విపక్షాల విమర్శలు

# తిప్పికొట్టాలి

2వ పేజీలో...

- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి





తీన్మార్ మల్లన్నకు

# షోకాజ్ నోటీస్

2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ మల్లన్న తిరుగుబాటు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. కొన్ని సామాజిక వర్గాలపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పడుతోంది. కులగణన నివేదికకు ఆయన నిప్పు పెట్టడంతో దుమారం రేగింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రారంభమయింది. కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.



ఆత్మహత్యలు కాదు..

2వ పేజీలో...

నట్టేట ముంచినందుకు

# కాంగ్రెస్‌పై

# కొట్లాడుదాం..

ప్రజలకు హరీశ్‌రావు పిలుపు

ఆత్మహత్యకు యత్నించి ములుగు జిల్లా బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు విచారం వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించిందని.. కానీ దురదృష్టవశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారని పేర్కొన్నారు. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణమని హరీశ్‌రావు అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని పేర్కొన్నారు. ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు మొదలైందని అన్నారు. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముందని నిలదీశారు. గ్రామ సభల సాక్షిగా తిరగబడ్డ జనం, ఎక్కడికక్కడ నిలదీసిన దృశ్యాలు.. మీ 14 నెలల పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపాయని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తమని హరీశ్‌రావు మండిపడ్డారు. రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదామని పిలుపునిచ్చారు. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందామన్నారు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని.. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు భరోసానిచ్చారు.

# కీలక నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం

మొదటిపేజీ తరువాయి...

ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. మొత్తం 21 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. ఏపీ మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ ఎస్సి ఎస్టీ, మైనారిటీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019 లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో ఆ చట్టంలో లోటుపాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదన పై కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలిపారు. టిటిడిలో పోటు లో పని చేసే వర్కర్ లను సూపర్ వైజర్ లుగా అప్గ్రేడ్ చేస్తూ కేబినెట్ లో చర్చించారు. వీరిని సీనియ ర్ అసిస్టెంట్ కేడర్ కు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. స్టాంపు లు రిజిస్ట్రేషన్ల శాఖ లో డాక్యుమెంట్ ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదన పై కేబినెట్ చర్చించింది. తిరుపతి జిల్లా లోని చెన్నై - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారం గా ఎకరానికి 8 లక్షల చొప్పున ఇచ్చేందుకు కేబినెట్ లో ప్రతిపాదించారు. భారత్ లో తయారైన విదేశీ మద్యం , బీర్, ఎఫ్ ఎల్ స్పిరిట్ ల పై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణ కు కేబినెట్ లో ఆమోదం తెలిపినట్లు సమాచారం. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా చర్చగా ఉన్న పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్ఎస్ఏఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్త లను ప్రోత్సహించాలని నిర్ణయించారు. మరోవైపు పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే అంశం పైన కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాల అమలు.. ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైన మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది.

# అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి...

కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు.. కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చున్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు..మేం స్కిల్ డెవలప్‌మెంట్‌తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నాం.. విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం అన్నారు మోడీ.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం చేసిన పేదలను మేం గౌరవిస్తున్నాం.. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.. కేవలం అర్హులకే లబ్ది చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం.. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం.. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్‌ను నెరవేర్చాం.. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం.. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం.. ట్రాన్స్‌జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు..

## వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీకాదు

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే పక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు.

## కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్ఇకొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే ఢిల్లీ వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. 'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీస్

మొదటిపేజీ తరువాయి...

వివరణ ఇచ్చిన వెంటనే ఆయనపై సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధమని కాంగ్రెస్ రాష్ట్ర నాయ కత్వం సంకేతాలు పంపుతోంది. అయితే తనకు నోటీసులు జారీ చేయడంపై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని.. బీసీలను బయటకు పంపుతారా అని ఆయన ప్రశ్నించారు. తనను సస్పెండ్ చేస్తే కాంగ్రెస్ పార్టీని బీసీలు పండబెట్టి తొక్కుతారని హెచ్చరించారు. షోకాజ్ నో టీసులు జారీ చేసినా ఆయన ఇలా మాట్లాడుతూండటం తో కాంగ్రెస్ హైకమాండ్ ఇక చర్యలు తీసుకోక తప్పని పరిస్థితుల్లో పడింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఉండి ఇష్టం వచ్చినట్లుగా ముఖ్యమంత్రిని, సొంత ప్రభుత్వాన్ని, సొంత పార్టీని విమర్శిస్తున్నారు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ . ఇటీవల బీసీ వర్గాల సమావేశాలు పెట్టుకుంటూ కాంగ్రెన్ ను విమర్శిస్తున్నారు. మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ గర్జన సభలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టార్గె?ట చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆఖరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని మల్లన్న జోస్యం చెప్పారు. వరంగల్ బీసీ సభకు ఆయన హెలికాప్టర్ లో హాజరయ్యారు. అక్కడ ఘోరమైన బాషతో విరుచుకుపడ్డారు. రెడ్లు, వెలమలు అసలు తెలంగాణ వారే కాదన్నారు. ఇతర కులాల్ని టార్గెట్ చేసి ఆయన ఘాటు భాషను వాడారు. ఈ ఒక్క విషయంలోనే కాదు.. కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ ప్రకటించింది. అయితే తీన్మార్ మల్లన్న వ్యతిరేకించారు. బీసీ సంఘాల ఓట్లు అడగకుండా నరేందర్ రెడ్డిని గెలిపించుకో వాలని కాంగ్రెస్ కు సవాల్ విసిరారు. బీసీల ఓట్లు మాకువద్దని చెప్పే దమ్ము రెడ్లకు ఉందా అని ప్రశ్నించారు. అంతకు ముందు గ్రూప్‌వన్ విషయంలోనూ ప్రభుత్వాన్ని విమర్శించారు. కులగణన రిపోర్టుపై ఘోరమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోంది. తీన్మార్ మల్లన్నకు సీఎం కావాలన్న లక్ష్యం ఉంది. అందుకే తాను బీసీ కావడమే ప్లస్ పాయింట్ గా పెట్టుకున్నారని చెబుతున్నారు.ఈ క్రమంలో ఆయనను భరిస్తే కాంగ్రెస్ పార్టీకే

# చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు



## మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరులా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంబిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు. మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడించిన విషయం విదితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు. ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్లు డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్..

## వడ్డేపల్లి నరసింహరాములుకు సన్మానం

నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన వడ్డేపల్లి నర్సింరాములును జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిపాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పతకాలు ప్రజలకు వివరించాలని అన్నాడు. ప్రతి కార్యకర్త పార్టీకి సేవలు అందించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ నాయకులు మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్ను), కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కొంపెల్లి రాజేందర్, పొనుగోటి రవీంద్ర చారి, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్ జిల్లా, వరంగంటి రాజ్ కుమార్, నిశాంత్, రాము వరంగల్ జిల్లా యువమోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

మొదలు కావాలి. మందకృష్ణ ఏలయితే రాజకీయ ఉద్యమం మొదలు పెట్టాలి. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు రావాలన్న నినాదం ఎత్తుకోవాలి. తెలంగాణలో తీసుకుంటే కాకాగా పేరున్న వెంకటస్వామి కుటుంబమే మూడు రాజకీయ పదవులు పొందింది. ఇదో రకంగా రిజర్వేషన్లను అపహాస్యంచేయడమే. ఇది ఒకక ఎస్సీల్లోనే కాదు..అన్ని స్థానాల్లో కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నినాదం రావాలి. నినాదం కాస్తా రాజ్యాంగ నిర్ణయం కావాలి. కేంద్రంలోసోనియా కుటుంబంలో మూడు పదవులు అంటే ముగ్గురు ఎంపిలుగా ఉన్నారు. తెలంగాణలోనే కెసిఆర్ కుటుంలో నలుగురై దుగురు, చంద్రబాబు కుటుంబంలో నలుగురైదుగురు ఉంటున్నారు. ఓవైసీ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ముల్లో ఇద్దరికిద్దరు జీవితాంతం ఎంపిగా, ఎమ్మెల్యేగా ఉంటున్నారు. ఇలాంటి వాటిపై ఆంక్షలు ఉండాలి. ఒకే కుటుంబ మూలాలు ఉన్న వారికి ఒక్కటే సీటు అన్న రాజ్యాంగ నిర్ణయం రావాలి. ఒక్కరు రెండు పర్యాయాలకు మించి రాజకీయ పదువులు పొందకుండా చూడాలి. ఎస్సీవర్గీకరణ నేపథ్యంలో ప్రజలంతా ఇలాంటి పోరాటాలు చేయాలి. వేల ఏళ్లుగా షెడ్యూల్డ్ కులాలు అట్టడుగు స్థాయిలో ఉంటున్నారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు దక్కకుండా అస్పృశ్యత, అంటరాని తనాన్ని అనుభవించారు.వారికి రాజకీయంగా కూడా పదవులు గట్టిగా దక్కడం లేదు. దక్కినా బిచ్చం మాదిరిగా వేస్తున్నారు. రిజర్వేషన్లు ఉండబట్టి వీరంతా అక్కడక్కడా కొంత ప్రాతినిధ్యం పొందుతున్నారు. రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ రిజజర్వేషన్లు కూడా కొందరికే దక్కుతు న్నాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కారణంగా కొంత మెరుగు పడవచ్చు. మాదిగ ఉపకులాల్లో మరీ అధ్వాన్నంగా ఉన్న వారెందరో ఉన్నారు. షెడ్యూల్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. ఇందులోనూ మాలలే ఎక్కువ శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. జనాభాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ సామాజికంగా బాగా వెనుకబడ్డ కులం మాదిగ వర్గం మాత్రమే. మాదిగ కులంలోనూ ఇంకా అట్టడుగు స్థాయికి చెందిన డక్కలి వంటి వారు ఉన్నారు. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే కారణంగానే మందకృష్ణ ఉద్యమించాల్సి వచ్చింది. కానీ రాజకీయాలు పెత్తందార్లు, ఉన్నత వర్గాల చేతుల్లో ఉన్న కారణంగా మాదిగల రిజర్వేషన్ పోరాటం మూడు దశాబ్దాలుగా కొనసాగింది. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. అందుకే తమజాతికి న్యాయం జరగాలన్న పట్టుదలతో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్ర రాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. అయినా చివరకు పోరాటానికి గుర్తింపు దక్కింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో వాస్తవాలు గుర్తించి వర్గీకరణకు ఆమోదం ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని దేశం గుర్తించింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. మాదిగలు కన్నా తక్కువ సంఖ్యా బలం ఉన్న మాలల ఇంతకాలం రిజర్వేషన్‌లను అనుభవించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం , తీర్పును అమలు చేసేందుకు అసెంబ్లీ వేదికగా చర్చించి ఆమోదించడం శుభపరిణామం. ఈ క్రమంలో వీరికి రాజకీయంగా కూడా రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. కేంద్రం కూడా రాజకీయ రిజర్వేషన్లలో వీరి వాటాను గుర్తించి రాజ్యాంగ సవరణలు చేస్తే మరీమంచిది. పనిలో పనిగా రాజకీయ రిజర్వేషన్లలో మార్పులు తీసుకుని రావాల్సిన ఆగత్యం గుర్తించాలి. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కేలా చేయాలి. ప్రభుత్వ పథకాలలో,కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కినప్పుడే సంపూర్ణంగా న్యాయం చేకూరగలదు.



చెరుకుపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రేపల్లె నియోజక వర్గ పి ఓ సి మత్తి భాస్కరరావు అన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి జెడ్పి హైస్కూల్ నందు గత రెండు రోజులుగా భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖా నెహ్రూ యువ కేంద్ర గుంటూరు మరియు మత్తి శివ శంకరరావు ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 05వ తేదీ బుధవారం స్థానిక చెరుకుపల్లి జెడ్పి హైస్కూల్లో యువతకు జిల్లా స్థాయి క్రీడల పోటీలు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ 100 మీటర్లు, షాట్ ఫుట్ ఈవెంట్లలో జరిగాయి. ఈ పోటీలను చెరుకుపల్లి ఎం ఈ టి నవీన్ కుమార్ ఎం ఈ ఓ. ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర రావు మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు అనేక మంది యువత కేవలం చదువు మాత్రమే ప్రాధాన్యత ఇస్తారని విద్యతోపాటు క్రీడలకు కూడా రాణించినట్లయితే శారీరికంగా మానసికంగా ఏ సమస్యనైనా ఎదుర్కొనే శక్తి కలుగుతుందన్నారు. ఎం ఈ ఓ టి నవీన్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సాధారణమని, ఓటమి-గెలుపుకు నాంది అని తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్ర ఆయన అభినందించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వాలీబాల్, కబాడీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ప్రథమ ద్వితీయ స్థానాలలో వరుసగా వాలీ బాల్ అంశం లో రాంబొట్ల వారి పాలెం, కర్లపాలెం,కబడ్డీ లో గుళ్లపల్లి టీం,బాపట్ల టీం నిలిచారు.విజేతలకు షీల్డ్స్, ప్రశంసా పత్రాలు మెడల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో చెరుకుపల్లి జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె లక్ష్మి నారాయణ,కె వెంకట్రావు, పిడి డి ప్రమీల,పోస్టల్ పీఈ కె నరేంద్ర గోపి, పీఈటీలు కృష్ణమూర్తి, వై పద్మావతి, వై రవి కిరణ్, ఎస్ హనుమంత రావు, మత్తి యానాది రావు, కె జగన్మోహన రావు,పి పృథ్వి కుమార్, జి శ్రీనివాసరావు, ఎం చక్రవర్తి జిల్లాలోని పలు ప్రాంతాలనుండి యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ క్రీడా పోటీలు చూసేందుకు చుట్టుపక్కల ఇతర ప్రాంతాలుంచి పెద్ద ఎత్తున యువకులు తరలి వచ్చారు.

# నిందుతులను కఠినంగా శిక్షించాలి.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 6: సూర్యాపేట పట్టణంలో ఇటీవల హత్యగావించబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రభుత్వాన్ని ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు మాల బంటి ఇంటికి వెళ్ళి బంటి భార్య బార్గవి, తండ్రి బిక్షం, అక్క శ్వేత, బావ నరేష్ లను పరమర్శించి వారికి మనో దైర్యం కల్పించారు. బంటి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరెట్ కు వెళ్ళి బంటి హత్య కేసు పురొగతి పై చర్చించారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని అలాగే భాధితులకి త్వరగా న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. కేసు వెనక్కి తీసుకుంటే రెండు కోట్ల రూపాయలు ఇస్తామని లేకపొతే చంపెస్తామని బెదిరిస్తున్నారని బాధితులు కమిషన్ చైర్మన్ కి చెప్పగా హత్యలో పాల్గొన్న నిందితులను, బెదిరింపులకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఆదే శించారు. ఇప్పటి వరకు ఆరుగురు నిందితులను అరెస్టు చెశామని మిగత వారిని సైతం అరెస్టు చెస్తామని అదనపు ఎస్పీ, డిఎస్ పి వివరించారు. బాదిత కుటుంబానికి నాలుగు లక్షల నష్టపరిహారం చెల్లించామని కలెక్టర్ వివరించారు. కుటుంబాన్ని పూర్తి స్థాయిలో అదుకొవాలని చట్టం ప్రకారం నిత్యావసర సరుకులు తక్షణ సహాయం అందజేయాలని, పెన్షన్ , ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, 5 ఎకరాల భూ పంపిణీ చెయాలని, ఉద్యోగం ఇవ్వాలని చైర్మన్ కలెక్టర్ ని అదెశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా డివియంసి సమావేశం జరపాలని, ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు, ఆర్డీఓ వేణు మాధవ్ , ఎస్సీ సంక్షేమ అధికారి లత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిష్యులు ఎదిగినప్పుడే గురువుల జన్మకు సార్థకత

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 6: విద్యార్థి దశలో ఒదిగి ఉన్నపుడే మాత్రమే జీవితంలో ఎదుగుతారని అలా ఎదిగినవాడే డాక్టర్ దారావత్ రాజేష్ అని గాయకుడు, విద్యావేత్త, భవిష్య విద్యాసంస్థల డీన్ కొంపెల్లి దశరథ అన్నారు. తాను గతంలో పనిచేసిన లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో మోతే మండలం లక్ష్మి నాయక్ తండాకు చెందిన ధరావత్ రాజేష్ ఇంటర్మీడియట్ చదివి ఎంబిబిఎస్ సీటు సంపాధించి మెడిసిన్ చేసి ఆతర్వాత ఉన్నత చదువులు చదివి నేడు తన సొంత మండ లానికే మెడికల్ ఆఫీసర్ గా వచ్చిన విషయాన్ని తెలుసు స్వయంగా హైద్రా బాద్ నుండి సూర్యాపేట కు విచ్చేసి ఎంతో ఎత్తు ఎదిగిన చిన్న నాటి తన ప్రియ శిష్యుణ్ణి న్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేష్ చదివే రోజుల్లో ఎంతో వినయంగా ఉండేవాడని అతని సంస్కారాన్ని చూసి నేను, నా సహచర అధ్యాపకులు కరస్పాండెంట్ తుక్కని మన్మధ రెడ్డి ఇతను జీ వితంలో ఎంతో ఎత్తు ఎదుగుతారని ఊహించామని, అట్టి కలను నిజంచేసిన రాజేష్ నేటి విద్యార్థి లోకానికి ఆదర్శ నియుడని అన్నారు. సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు గా పనిచేసిన దశరథ సార్ జీవితంలో గొప్పగా ఎదిగి మనం బతుకుతూ కొంతమందికి తోడ్పాటు అందించినప్పుడే జీవితానికి సార్ధకత ఉంటుందని చెప్పిన మాటలు నా మీద ఎంతో ప్రభావం చూపాయని అందుకే వైద్యరంగాన్ని ఎంచుకొని నా వంతు ప్రజలకు సేవ చేసి జన్మభూమి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటర్ ఎన్.చంద్రశేఖర్ సూర్యాపేట ఏజీఎం నామాల గురుమూర్తి నల్గొండ ఏజిఎం వీరేష్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 6: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రవేశ పెట్టినందుకు ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్ర పాటలకు పాల అభిషేకం చేశారు.ఈ సందర్భంగా సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం పట్టణ అధ్యక్షులు పిడమర్తి రాజు ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ జగ్జీవన్ రావు విగ్రహం వద్ద వర్గీకరణ బిల్లును అసెంబ్లీ లో ప్రవేశ పెట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ప్రభుత్వం, సామర్థ త పాలన అందించడం కాంగ్రెస్ పార్టీకీ సాధ్యం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికీ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదంచినందుకు తెలంగాణ రాష్ట్రము లో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త దళిత సామజిక వర్గనికీ చెందిన ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల వేణు గోపాల్, బైరు శైలందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినాయ్, పిడమర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల వారీగా ముఖ్య పదవులను కేటాయించాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 6: సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సోమ నరసయ్యను నియమించాలని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు కోరారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా కోదాడకు చెందిన వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నికకు సహకరించామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి పదవిని సూర్యాపేట డివిజన్ కు ప్రధాన కార్యదర్శి పదవి సూర్యాపేట కు కేటాయిస్తే బీద, పేద ఆర్యవైశ్యుల ప్రముఖుల సహాయ సహకారాలు పొందుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగే అన్ని కార్యక్రమాలకు పట్టణ ఆర్యవైశ్యులు చేయూతనిచ్చి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తున్న ఇమ్మడి సోమ నరసయ్యకు ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించడం సబబు అని తాము భావిస్తున్నట్లుగా తెలిపారు. సూర్యాపేట డివిజన్ కు ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించకపోతే తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్, తాటికొండ సీతయ్య, మీలా వంశీ, మంచాల రంగయ్య, కలకోట లక్ష్మయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, పబ్బతి వేణుమాధవ్, వెంపటి పురుషోత్తం, రాచకొండ శ్రీనివాస్, వెంపటి శబరినాథ్, బిక్కు మల్ల కృష్ణ, గుండా శ్రీధర్, బెలిదే శ్రీనివాస్, వంగవీటి రమేష్, గుడుగుంట్ల విద్యాసాగర్ చల్లా లక్ష్మయ్య, వెంపటి రవితేజ, చింత వెంకన్న, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, శ్రీరంగం రాము, భాను తేజ, తప్పి అనిల్ కుమార్, బచ్చు పురుషోత్తం, పెనుగొండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తన కంపెనీల నుండి రైతులను కాపాడుకోవాలి

## రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 6: నకిలీ విత్తన కంపెనీల నుండి రైతులను కాపాడుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన పెన్ పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామ రైతులు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లోని వెంకటసాయి సీడ్స్ వారి నుండి కొనుగోలు చేసిన సిరి 101, కావేరి సింట్లు అనే రకానికి చెందిన వరి విత్తనాలు నాటు పెట్టిన 40 రోజులకే ఈనటం మొదలు అయిందని ఇట్టి విషయం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ దృష్టికి రావటంతో వరి నాటు పెట్టిన 75 రోజుల తర్వాతనే ఈనటం మొదలు అవుతుంది కానీ 40 రోజులకే ఈనటం ఏంటి అని తెలుసుకెనేందుకే వ్యవసాయ కమిషన్ సభ్యులతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించామని తెలిపారు. భాధిత రైతులు సంబంధిత కంపెనీ వారితో మాట్లాడగా వాతావరణం వల్ల ఇలా జరిగిందని అంటున్నారని వారు తమకు తెలిపారని అన్నారు. వాతావరణం లో మార్పుల వల్ల వరికి తెగుళ్లు వస్తాయి కానీ నాటిన 40 రోజులకే ఈనదని అవి నకిలీ విత్తనాల వల్లే ఈ సమస్య వచ్చిందని, అట్టి విత్తనాలు మెరుగైన సర్టిఫైడ్ విత్తనం కాదని నకిలీ విత్తనం అని నిర్ధారణ అయిందని తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోయారని ఇట్టి విషయాన్నీ నివేదిక రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామని అన్నారు . %ఎ%ఇప్పటికైనా కంపెనీలు వ్యాపారం దృష్ట్యా ఆలోచించకుండా రైతు నష్టపోకుండా రైతు బాగు కోరి విత్తనాలు తయారు చేయాలని సూచించారు . తదుపరి జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ డీలర్ షిప్ అనుమతి, సర్టిపికెట్ ఉన్న విత్తన కంపెనీలు మాత్రమే విత్తనాలు విక్రయించేలా చూడాలని కోరారు. జిల్లాలో ఎన్ని ఎకరాలలో వరి, ఇతర పంటలు సాగు చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి ఉన్న డీలర్ల్, సర్టిపికెట్ ఉన్న విత్తనాల శాంపిల్స్ సేకరించి పరిశీలన చేసిన తర్వాతనే రైతులకి విత్తనాలు విక్రయించేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవాని, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఈ సెక్షన్ సూపరిటీడెంట్ సాయగౌడ్, వ్యవసాయ శాఖ పరిపాలన అధికారి ఆశా కుమారి, సూపరిటీడెంట్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. అయో ధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రకటిం చింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52 సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది. వాటి ట్రిప్‌ల సంఖ్యను పెంచుతోంది.

రావికమతం (అనకాపల్లి), యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కిలో మీటర్ల చొప్పున కాలినడకన వెళుతూ పొరపాటున ఎవరికైనా ఏమైనా ఐతే ? అంతే చెప్పలేం..! నేరేడు బంధ గ్రామస్తుల వెతలు ఎవరికి తెలుసు ? అధికారులకు తెలిసినా అనుమతులు లేవంటూ.. పట్టించుకోవడం లేదు.. ఆందోళనలు చేస్తున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆ గిరిజనులకు డోలీమోతల బాధలు తప్పడం లేదు..! అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ నేరేడు బంధ గ్రామం గ్రామంలో విత్తనాల పండగ జరుగుతుంది. ఈ పండకు జికె వీధి మండలం పెద్దవలస పంచాయతీ పెద్దలంక గ్రామానికి చెందిన మర్రి బాబురావు (28) అత్తగారు ఉండే నేరేడు బంధ గ్రామంలో విత్తనాల పండగ జరుగుతుంది. కాబట్టి పండగ నిమిత్తం జెడ్ జోగంపేట గ్రామం నుండి నేరేడు బంధ గ్రామానికి కాలినడకన బయలుదేరి వెళ్లారు. మార్గం మధ్యలో బాబురావు స్పృహ తప్పి పడిపోయాడు. నేరేడు బంధ గ్రామస్తులు చరణ్. సంజీవ్ అనే యువకులు కలిసి కొత్తకోట గ్రామానికి వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి తిరిగివస్తూ..మార్గ మధ్యలో మర్రి బాబురావు స్పృహ తప్పి పడిపోయి ఉండటాన్ని చూశారు. వెంటనే బాబురావు చుట్టాలకు గ్రామంలో ఉన్న ఈశ్వరరావు ఫోన్ శిఖరం గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 జనవరి మొదటి వారంలో స్థానిక చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎన్.రాజు జెడ్ జోగంపేట నుండి నేరేడు బంధ వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డుకి నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. దీనికి ఫారెస్ట్ అనుమతులు లేకపోవడంతో రోడ్డు పనులు మొదలు పెట్టలేదు. ఈ విషయంపై తేదీ 22 -1-2025 కలెక్టర్ కార్యాలయం వద్ద డోలీలతో ఆందోళన నిర్వహించి. జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నేటికీ కూడా ఫారెస్ట్ అనుమతులు ఇవ్వలేదు. ఇప్పటికే ఈ గ్రామం నుండి13 మంది చిన్న పిల్లలు 5 సంసారం నుండి 10 సంవత్సరాలు మధ్యలో. జెడ్ జోగంపేట ఎంపీపీ స్కూల్ కి. ప్రతిరోజు రాను పోను ఆరు కిలోమీటర్లు గుర్రాల మీద వెళుతూ చదువుకుంటున్నారు. మార్గ మధ్యలో ఒక్కొక్కసారి. తల్లిదండ్రులు గుర్రాలు తీసుకువెళ్లకపోవడం తో ఎత్తైనకొండ దారిలో నడుచుకుంటూ రావలసిన పరిస్థితి వస్తుంది. తక్షణమే ఈగ్రామానికి ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేసి. రోడ్డు పనులు ప్రారంభించవలసిందిగా గ్రామపెద్దలు సిపిఎంజిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు జిల్లా కలెక్టర్ ని వేడుకున్నారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు

## కుమారులు పట్టించుకోవడం లేదని సీపీ కి పిర్యాదు చేసిన తల్లితండ్రులు




గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి గురువారం నాడు పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మా అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపై కి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి కి ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ , వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినాడు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.

# శాస్త్ర స్కూల్ ముందు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆందోళన

**-పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకుల మధ్య వాగ్వాదం**
**-శాస్త్ర స్కూల్ గుర్తింపును రద్దు చేసే వరకు పోరాడుతాం**
**-విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు**

షాద్ నగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శాస్త్ర స్కూల్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి నీరజ్ ఆత్మహత్య సంఘటనను నిరసిస్తూ అఖిలభారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్), ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. వేలకు వేలు ఫీజులు తీసుకొని విద్యార్థుల జీవితాలతో





ఆడుకుంటు విద్యార్థుల శవాలను ఇంటికి పంపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా తక్షణమే శాస్త్ర స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల గేట్లు మూసి ఉండగా గోడలపై నుండి దూకి లోపలికి ప్రవేశించారు. దీంతో సిఐ విజయ్ కుమార్ తదితర సిబ్బంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, సహాయ కార్యదర్శి ఆకాష్ సాయి, నరేష్, ఆమేర్ ఆకాష్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ పట్టణ నాయకులు సుమేర్, శివ, సాగర్ తదితరులు పాల్గొన్నారు..

# ఇక ముంబై, బెంగళూరు, చెన్నైలకు గంటే...

## వచ్చేస్తున్నాయ్... బుల్లెట్ ట్రైన్స్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: హైదరాబాద్ సిగలో మరో మణిహారం వచ్చి చేరనుంది. ఎన్నో రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న హైదరాబాద్ నగరానికి త్వరలోనే బుల్లెట్ రైలు రాబోతోంది. దేశంలో ఇప్పటికే బుల్లెట్ రైలు నిర్మాణం కొనసాగుతుండగా.. ఆ ప్రాజెక్టులో ఇప్పుడు హైదరాబాద్ కూడా చేరింది. బుల్లెట్ రైలు కారిడార్ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌కు కూడా బుల్లెట్ రైలు రానుంది. ఈ బుల్లెట్ రైలు పట్టాలెక్కితే.. ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు గంటల్లోనే చేరుకోవచ్చు. హైదరాబాద్ వాసులకు మరో అద్భుతమైన వార్త. ఇప్పటికే దేశంలో, ప్రపంచంలో హైదరాబాద్ పేరు మారుమోగిపోతుండగా.. తాజాగా మరో గొప్ప అవకాశం వచ్చింది. దేశంలో ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టులో హైదరాబాద్ వరకు విస్తరించనున్నారు. దేశంలోని పలు కీలక నగరాలను కలుపుతూ నిర్మిస్తున్న ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా.. హైదరాబాద్‌లోనూ బుల్లెట్ రైలు పరుగులు పెట్టనుంది. ఈ బుల్లెట్ రైలు నిర్మాణం పూర్తి అయితే.. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబై నగరాలకు మరింత వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. కేవలం రెండు గంటల్లోనే హైదరాబాద్ నుంచి బెంగళూరుకు చేరుకోవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.దేశంలోని ప్రధాన నగరాల మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ బుల్లెట్ రైలు కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించాలని నిర్ణయించిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఇదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలకు మధ్య ప్రయాణ దూరం భారీగా తగ్గనుంది.ప్రస్తుతం దేశంలోనే మొట్టమొదటి బుల్లెట్ రైలు మార్గాన్ని ముంబై-అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. జపాన్ సంస్థ టెక్నాలజీ, ఆర్థిక సాయంతో ఈ హైస్పీడ్ రైల్



కారిడార్‌ను రైల్వే శాఖ నిర్మిస్తున్నారు. ఈ ముంబై-అహ్మదాబాద్ మార్గంలో జపాన్ తయారు చేసిన బుల్లెట్ రైలు పరుగులు పెట్టనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ రైల్ కారిడార్లను దేశంలో నిర్మించేందుకు రైల్వే శాఖ తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఇందులో హైదరాబాద్-ముంబై బుల్లెట్ రైలు.. హైదరాబాద్-బెంగళూరు బుల్లెట్ రైలు.. హైదరాబాద్-చెన్నై బుల్లెట్ రైలు మార్గాలు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, అండర్‌గ్రౌండ్ మార్గాల్లో నిర్మించనున్నట్లు తెలుస్తోంది.హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య దూరం 618 కిలోమీటర్లు కాగా.. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణిస్తే ప్రయాణ సమయం 11 గంటలు ఉంటుంది. అదే వందే భారత్ రైలులో వెళ్తే ఎనిమిదిన్నర గంటల్లో చేరుకోవచ్చు. కానీ.. ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే మాత్రం.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే చేరుకునే వెసులుబాటు లభిస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అలాగే హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా.. సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటలు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇక బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే మాత్రం రెండున్నర గంటల్లోనే హైదరాబాద్ నుంచి చెన్నైకి చేరుకోవచ్చు. అయితే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 ఏళ్లు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

# 58: 42 వాటానే... తేల్చి చెప్పిన కేంద్రం

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది.కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు పలికింది. మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదని సుతిమెత్తగా మొట్టికాయలు వేసింది. తదుపరి సమావేశం నాటికి షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలని, వాటి పంపకాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు.రాష్ట్రాల విభజన అన్నాక ఉమ్మడి ఆస్తులు, అప్పులను కూడా పంచుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించే క్రమంలో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన వంటి అంశాల్లో జనాభా దామాషా నిష్పత్తిని అనుసరించారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రకారం 58:42 నిష్పత్తిలో.. అంటే 58 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 42 శాతం వాటా తెలంగాణకు దక్కేలా ప్రతిపాదనలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఉద్యోగులు, రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి ఆస్తులు, రాష్ట్రం వెలుపల ఉన్న ఉమ్మడి ఆస్తులు, విద్యా సంస్థలు, ఉమ్మడి రుణాలు వంటి అనేకాంశాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో పొందుపరిచి, వాటిని ఎలా విభజించుకోవాలో సూచించారు. ఈ ప్రకారం ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాలు, వాటిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉమ్మడి నిధులు వంటివన్నీ విభజించుకుని పదేళ్లుగా ఎవరికి వారు పరిపాలన చేసుకుంటున్నారు.అయితే విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఈ రెండు షెడ్యూళ్లలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ వంటి పదుల కొద్ది సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థల విభజన పూర్తయినప్పటికీ.. రెండు షెడ్యూళ్లలో పొందుపరిచిన సుమారు 20 సంస్థల విభజన విషయంలోనే పేచీ నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న సంస్థల్లో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్, తెలుగు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం షీలా బెడె నేతృత్వంలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి విస్తృత సంప్రదింపుల తర్వాత కొన్ని సిఫార్సులు కూడా చేసింది. అయినా సరే.. రెండు రాష్ట్రాలు తమ వైఖరి విషయంలో మొండిపట్టుతో ఉన్నాయి.చాలా సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా ఉండడంతో వాటికి సంబంధించిన స్థిరాస్తులు సైతం తెలంగాణ భూభాగంలోనే ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్, కార్పొరేషన్లను విభజించే క్రమంలోనే పేచీ ఏర్పడుతోంది. ఆస్తుల్లో ఎక్కువ వాటా, అప్పుల విషయానికి వచ్చేసరికి తమకు సంబంధం లేదు అన్నట్టుగా రెండు రాష్ట్రాలు ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వైఖరిపైనే కేంద్ర హోంశాఖ అసహనంగా ఉంది. అందుకే హైలెవెల్ మీటింగ్‌లో పట్టువిడుపులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించాలని హితవు పలికింది.

# నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**
**-నీటి ప్రవాహకానికి ఆటంకంగా ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించాలి**
**-నైట్ షెల్టర్ లో సీసీ కెమెరా ను వెంటనే ఏర్పాటు చేయాలి**
**- క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్**



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్లలో పర్యటించి అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.23వ డివిజన్ భీమునిపట్నం కాలువల్లో ఉన్న వ్యర్థాలను యంత్రాలతో శుభ్రం చేయించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. టీచర్స్ కాలనీ పార్క్, కాలనీలోని గుంతల్లో మురుగు నీటి వ్యర్థాలను వెంటనే తొలగించాలని అన్నారు.బస్ స్టాండ్ ఆవరణలోని నైట్ షెల్టర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

తన దండయాత్రలతో ఔరంగజేబ్ కంటిలో నలుసైపోయారు. శత్రువు శత్రుడు మిత్రుడవుతాడనేది యుద్ధనీతి సూత్రం.. అలా శివాజీకి, గోల్కొండ పాలకుడు అబుల్ హాసన్ తానీషాకు మైత్రి కుదిరింది.. ఇందులో మహామంత్రి మాదన్న, శివాజీ రాయబారి నీరజ్ పంత్ కీలకపాత్ర పోశించారు.. 1677 ఫిబ్రవరి మాసంలో 50 వేల మంది సైనిక బలగంతో గోల్కొండకు వచ్చిన ఛత్రపతి శివాజీకి తానీషా ఘన స్వాగతం పలికారు.. ఇరువురి మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి.. ఛత్రపతి శివాజీ నెల రోజుల పాటు భాగ్యనగరంలో విడిది చేశారు.. ఫిబ్రవరి 7, 1677 నాడు ఆయన శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకోవడానికి బయలు దేరారు.. శివాజీ తన అశేష సేనావాహినితో పురానాపూల్ వంతెన మీదుగా మూసీనదిని దాటారు.. ఆ తర్వాత చార్మినార్ ద్వారా మొఘల్ పురాలోని మహంకాళీ మందిరానికి వచ్చారు.. ఈ ఆలయంలో ఛత్రపతి శివాజీ చాలాసేపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సమయంలో 'జై భవానీ, వీర శివాజీ..' అనే నినాదాలు మార్మోగాయి.. శ్రీశైలం వెళ్లే మార్గంలో ఉన్న మహేశ్వరం శివగంగ ఆలయాన్ని కూడా శివాజీ దర్శించారని తెలుస్తోంది.. మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



నిర్వహించిన శివాజీ, భ్రమరాంబికా దేవీ గర్భాలయంలో ధ్యానమగ్నుడయ్యారు.. ఆ సమయంలో అమ్మవారు ప్రత్యక్షమై శివాజీకి వీర ఖడ్గాన్ని బహుకరించందని చెబుతారు.. శివాజీ మహరాజ్ శ్రీశైలం ఆలయానికి ఒక రాజగోపురం కూడా నిర్మించారు.. శివాజీ భాగ్యనగర రాకకు గుర్తుగా పూరానాపూల్ దర్వాజాకు ఆయన గుర్రపు నాడాలను బిగించారని స్థానికులు చెప్పుకుంటుంటారు.. శివాజీ సందర్శించిన మహంకాళీ మందిరాన్నిగోల్కొండ మంత్రులు అక్కన్న మాదన్నలు కట్టించారు.. తర్వాత కాలంలో ఈ ఆలయం అక్కన్న మాదన్నల పేరుతోనే ప్రసిద్ధి పొందింది.. హైదరాబాద్ నగరంలో పలు చోట్ల ఛత్రపతి శివాజీ విగ్రహాలు కనిపిస్తుంటాయి. అయితే నేటి తరానికి శివాజీ రాక గురుంచి పెద్దగా తెలియదు.. ఆ మహాయోధున్ని మరోసారి గుర్తు చేసుకోవడానికి ఈ రోజు మంచి సందర్భం.

కాకినాడ, ఫిబ్రవరి 6,: కాకినాడ బీచ్ ఒకప్పుడు డచ్ వారి వర్తక స్థావరం. ఇక్కడ పురాతనమైన లైట్ హౌస్, చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయి. ఇక్కడి బీచ్ విశాలమైన ఇసుక తిన్నెలు, స్వచ్ఛమైన నీరు, ఆహ్లాదకరమైన సూర్యాస్తమయాలకు ప్రసిద్ధి చెందింది. కానీ.. కనీస సౌకర్యాల లేమితో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు.కాకినాడ తీరం అందాలను ఆస్వాదించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారు. కేవలం ఏపీ నుంచే కాదు.. తెలంగాణ నుంచి కూడా ఎక్కువ మంది వస్తారు. ముఖ్యంగా అక్టోబర్ నుంచి మార్చి వరకు టూరిస్టుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అయితే.. రద్దీకి తగ్గట్టు సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. కాకినాడ తీరంలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద పర్యాటకం పడకేసింది. ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. గతంలో ఏర్పాటైన బీచ్ పార్క్‌లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. సందర్శకులకు ఆహ్లాదం, వినోదం పంచేందుకు ఏర్పాటు చేసిన పార్కులో లేజర్ షోలు అటకెక్కాయి. ఏళ్ల తరబడి సరైన నిర్వహణ లేకపోవడంతో.. ఈ దుస్థితి కనీసం బట్టలు మార్చుకునే సౌకర్యం కూడా లేదు. దీంతో తడిబట్టలతో ఇళ్లకు వెళ్తున్నారు. లోకల్ వారైతే ఎలాగోలా వెళ్తారు. కానీ.. దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ హోటల్స్‌కు తడి బట్టలతోనే వెళ్తున్నారు. ఎన్టీఆర్ బీచ్ ఒపెన్ అయినప్పుడు బాగుందని, కానీ సరైన నిర్వహణ లేక ఇప్పుడు బాలేదని స్థానికులు చెబుతున్నారు. వివిధ రకాల కట్టడాల కోసం కేటాయించిన భూముల్లో ముళ్ల చెట్లు మొలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయం ఇక్కడ అమలు కాలేదని లోకల్ వారు చెబుతున్నారు. దాదాపు ఏడేళ్లుగా ఎలాంటి పనులు జరగడం లేదని అంటున్నారు. ఎన్టీఆర్ బీచ్‌కు వెళ్లేందుకు టూరిస్టులు ప్రైవేట్ వాహనాలే ఆశ్రయిస్తున్నారు. ఇక్కడికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. దీని ద్వారా ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు.. పర్యాటకులకు అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. గత ప్రభుత్వం బీచ్‌ల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని.. ఈ సర్కారైనా పట్టించుకోవాలని కాకినాడ ప్రజలు కోరుతున్నారు.

# మున్సిపాల్టీల్లో పట్టించుకోని కేడర్

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాటలను నేతలు విశ్వసించడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు జగన్ మాటలను అసలు లీడర్లు లెక్క చేయడం లేదని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో జరిగిన డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నికల తీరు చూస్తే అర్థం కావడం లేదూ.. ఎందుకంటే జగన్ పార్టీ నేతలను పూర్తిగా వదిలేసినట్లే కనపడుతుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. నిన్న జరిగిన ఏ ఎన్నికలోనూ వైసీపీ తన పట్టును నిలుపుకోలేకపోయింది. దీనికి కారణం ఎవరు? కార్పొరేటర్లు, వార్డు సభ్యులు పార్టీని వదిలి వెళ్లిపోతున్నా స్థానిక నాయకత్వం కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు క్యాడర్ నుంచి వినిపిస్తున్నాయి. తిరుపతి కార్పొరేషన్ మినహా అన్నిచోట్ల వైసీపీ నేతలు చేతులు ఎత్తేశారు. నిబంధనలివే జిల్లాల నేతలతో సమావేశాలు... ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు అన్ని జిల్లాల నేతలో తాడేపల్లి కార్యాలయంలో సమావేశమయ్యారు. ముఖ్యంగా స్థానిక సంస్థల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు చేజారిపోకుండా ఉండేందుకు ఈ సమావేశాలను జగన్ ఏర్పాటు చేశారు. కడప జిల్లా పరిషత్ దగ్గర నుంచి నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశాలకు మున్సిపల్ ఛైర్మన్ల నుంచి ప్రజాప్రతినిధులందరూ హాజరయ్యారు. జిల్లాల్లో ముఖ్య నేతలు కూడా ఈ సమావేశానికి వచ్చి జగన్ ముందు జీ హుజూర్ అన్నారు.. అయితే జగన్ చెప్పిన మాటలు ఏంటంటే.. మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని, ఇప్పుడు పార్టీకి అండగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అంటే పార్టీలో కొనసాగాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దంటూ పరోక్షంగా నేతలకు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందని, నాలుగేళ్ల తర్వాత కానీ, 2027లో జమిలీ ఎన్నికలు జరిగినా గెలుప తమదేనని పదే పదే చెబుతున్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో మరోసారి మన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, అసంతృప్తి అధికార పార్టీపై పెరిగిందని, అందుకే ఎవరూ పార్టీని వీడివెళ్లవద్దంటూ జగన్ పదే పదే చెప్పుకుంటూ నేతలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు కానీ వైఎస్ జగన్ జిల్లా నేతల సమావేశంలో చేసిన హితబోధ వారి చెవికి ఎక్కినట్లు కనిపించలేదు. నేతలు పూర్తిగా చేతులెత్తేసినట్లే కనిపిస్తుంది. అధికార పార్టీ నుంచి సహజంగా ప్రలోభాలు వస్తాయి. కానీ అదే రీతిలో స్థానిక నేతలు కార్పొరేటర్లను కానీ, వార్డు సభ్యులకు గానీ ఆర్థికంగా ఏదో రకమైన హామీ ఇవ్వగలిగితే అన్ని స్థానాలను ఇలా కోల్పోయేవాళ్లం కామని క్యాడర్ అంటుంది. గత ఐదేళ్లలో ఆర్థికంగా సంపాదించుకున్న వారు కూడా ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఖర్చు చేయడానికి ముందుకు రాకపోవడంతోనే అన్నిచోట్ల జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారంటున్నారు. అంటే జగన్ చెప్పిన మాటలు నేతలు చెవికెక్కలేదనడానికి ఈ ఎన్నికల ఫలితాలు ఉదాహరణలుగా కనిపించడం లేదా? అని వైసీపీ క్యాడర్ నుంచి సోషల్ మీడియాలో ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# వ్యూహాత్మక తప్పిదాలు... వైసీపీకి అస్త్రాలు

అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మక తప్పిదాలకు పాల్పడుతోందా? విపక్షం వైసిపికి అస్త్రం అందిస్తోందా? ఆ పార్టీకి చేతినిండా పని చెబుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోం ది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం చర్యలు పుణ్యమా అని.. వైసిపి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఒక విధంగా చెప్పాలంటే వైసీపీకి కూటమి ప్రభుత్వం జేజేతులా అస్త్రాలు ఇస్తోంది. దీనిని సద్వినియోగం చేసుకుంటే మాత్రం వైసీపీకి ఎంతో ప్రయోజనం. ప్రజల్లో తిరిగి బలం పుంజుకునే అరుదైన అవకాశం. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. కూటమి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది. ప్రారంభంలో సజావుగా పాలన నడిచినట్లు కనిపించినా.. పాలనలో లోటుపాట్లు వెలుగు చూడడం ప్రారంభించాయి. సంకీర్ణ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకుంటున్న నిర్ణయాలు, చర్యలు కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం నుంచి నేటి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకు వ్యూహాత్మక తప్పిదాలు కనిపిస్తున్నాయి. ఇవి కచ్చితంగా ప్రజల్లోకి బలంగా వెళ్తాయని.. ప్రతికూలత చూపుతాయని కూటమి నేతలు సైతం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా తిరుపతి వేదికగా జరిగిన పరిణామాలు కూటమి ప్రభుత్వ పాలనపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం ప్రారంభంలో కూటమి ప్రభుత్వం పై సానుకూలత చూపినా.. తరువాత మాత్రం కూటమిపైనే విమర్శలు వచ్చేలా చేసింది. అటు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు భక్తులు చనిపోయారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు వైఫల్యం చెందింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది. టీటీడీలో సమన్వయ లోపం బయటపడింది.ఇప్పుడు తాజాగా తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఉప ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రవర్తన సైతం విమర్శలకు కారణమవుతోంది. వైసిపి కార్పొరేటర్లను బలవంతంగా తీసుకెళ్లడానికి కూడా ప్రయత్నం చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు వైసీపీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యాన్ని టిడిపి కిడ్నాప్ చేసిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి ఇంట్లో ఉన్న ఆయనను కిడ్నాప్ చేశారని వైసీపీ నేతలు చెప్తున్నారు. కేవలం తిరుపతి డిప్యూటీ మేయర్ పదవిని కైవసం చేసుకునేందుకే ఈ దుశ్చర్యకు దిగారని ఆరోపిస్తున్నారు. మొత్తానికైతే తప్పుల మీద తప్పులు చేస్తూ అనవసరంగా వైసీపీకి ఛాన్స్ ఇస్తున్నట్లు కూటమి నేతలే అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. మున్ముందు ఇలానే కొనసాగితే మాత్రం వైసీపీ నెత్తిన పాలు పోసినట్టే.

# డాక్టరేట్ పొందిన కావటి సతీష్

**-పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన యువకుడు**

**-పట్ల హర్షం వ్యక్తం చేసిన ఓయూ జేఏసీ నేతలు, గ్రామస్తులు**



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కావటి సతీష్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుండీ డాక్టరేట్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్య కిషన్ రావు పర్యవేక్షణలో ఒగ్గు మందెచ్చు కళారూపాల సాహిత్యం సమ పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాడు. సతీష్ ప్రాథమిక విద్యాభ్యాసం మంథనిలో పూర్తిచేసి పీజీ ఎంఏ తెలుగు ఎంట్రన్స్ లో ఐదవ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి పిహెచ్ డి కూడా సాధించాడు. 10 జాతీయ సెమినార్లు ఐదు అంతర్జాతీయ సెమినార్ లలో పత్ర సమర్పణ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ అధ్యక్షుడిగా పోరాటం చేసి తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేసి పోలీస్ కేసులను కూడా ఎదుర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద ఒగ్గు కళాకారుల కుటుంబానికి చెందిన స్వర్గీయ కాబట్టి మల్లయ్య రాజమ్మ దంపతులకు ఆరుగురు సంతానంలో సతీష్ ఐదవ సంతానం. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు ఒగ్గు కథకుల కుటుంబంలో జన్మించి ఒగ్గు కథలోనే పీహెచ్డీ చేసిన మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించాడు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తన చదువుకు సహకరించిన తన తల్లిదండ్రులు, అక్క బావలకు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్లు ఆచార్య కిషన్ రావు, సాగే కమలాకర్ శర్మ, కాసిం, సూర్య ధనుంజయ్, రఘు, విజయలక్ష్మి, వైస్ ఛాన్సలర్ నిత్యానందరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. కావటి సతీష్ కు డాక్టరేట్ రావడం పట్ల ఓయూ జేఏసీ నేతలు స్నేహితులు బందువులు, ఒగ్గు కళాకారులు, కన్నాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# వైసీపీ నేతలు మౌనం వీడరా ఏమిటో



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఏపిలో వైసిపి ఓటమి తరువాత మాజీ మంత్రి జోగి రమేష్ మౌనవ్రతం పట్టారు. మూడు సార్లు వైసీపీ నుంచి పోటీ చేసి జోగి రమేష్ ఒక్కటంటే ఒక్కసారి గెలిచి.. జగన్ కేబినెట్లో బెర్త్ దక్కించుకున్నారు. 2014లో సొంత నియోజకవర్గం మైలవరం నుంచి పోటీ చేసిన ఆయన తన రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ మంత్రి దేవినేని ఉమా చేతిలో ఓటమి పాలయ్యారు. దాంతో ఇక మైలవరంలో జోగి రమేశ్ గెలుపు అసాధ్యమని భావించిన వైసీపీ అధ్యక్షుడు జగన్.. 2019 ఎన్నికల నాటికి ఆయన్ని పెడనకు షిఫ్ట్ చేశారు. 2009లో జోగి రమేశ్ కాంగ్రెస్ తరపున అదే పెడన నుంచి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లోనూ విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకోగలిగారుఇక 2024 ఎన్నికల్లో అటు మొదటి సారి వైసీపీ నుంచి పోటీ చేసిన మైలవరం, రెండో సారి పోటీ చేసిన పెడన కాకుండా జగన్ ఆయన్ని పెనమలూరుకు షిఫ్ట్ చేశారు. అక్కడ ఓడిపోయిన జోగి రాజకీయ భవితవ్యం ఏంటనేది ఆయనకే అర్థం కాకుండా తయారైందంట. జగన్ ఆయనకు మూడు సార్లు మూడు చోట్ల నుంచి టికెట్ ఇచ్చినా ఒక్కసారే గెలిచిన ఆయన ఇప్పుడు పొలిటికల్‌గా క్రాస్‌రోడ్స్‌లో నిలబడ్డారు. ఓటమి తర్వాత వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలతో జోగి అటు వైసీపీలో కొనసాగే పరిస్థితి లేక.. ఇటు కూటమి పార్టీల వైపు చూడలేక దిక్కులు చూడాల్సి వస్తుందంట.ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జోగి రమేష్ తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రదర్శించిన దూకుడుకి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు, అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో జోగి కుటుంబంపై ఆరోపణలు రావడం, జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ని అరెస్టు చేయడం జోగి రాజకీయ భవిష్యత్తున ఒక్క కుదుపు కుదిపింది. ఒక వైపు కుమారుడి అరెస్టు., మరో వైపు జోగి రమేష్ ను విచారణ పేరుతో స్టేషన్ల రోజుల చుట్టూ తిప్పడం లాంటి పరిమాణాలు ఆయన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయంట.జోగి రమేష్ పొలిటికల్‌గా సర్వైవ్ కాలేక ఇటు పార్టీలో యాక్టివ్ అవ్వలేక సతమతం అవుతుండటంతో .. ఆయన భవిష్యత్తులో అయినా రాజకీయంగా యాక్టివ్ అవ్వడం కష్టమే అన్న చర్చ వైసీపీ వర్గాల్లోనే పెద్ద ఎత్తున నడుస్తోందంట. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సమయం సందర్భం లేకుండా అటు టీడీపీ, జానసేన పార్టీలని ,లోకేష్, పవన్ కళ్యాణ్‌లను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించారు జోగి రమేశ్. అంతేనా తన అనుచరగణంతో వెళ్లి ఏకంగా తాడేపల్లిలోని చంద్రబాబునాయుడు నివాసంపై దాడికి ప్రయత్నించారు. ఇక కోర్టు స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా తన కొడుకు పేరట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.అప్పటి అరాచకాలకు సంబంధించి జోగి ఫ్యామిలీ విచారణలకు ఎదుర్కొంటూ కేసుల చట్రంలో ఇరుక్కుంది. ఏపిలో వైసిపి ఓటమి తరువాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ అధ్యక్షుడు జగన్ కంటే జోగి రమేష్ పొలిటికల్‌గా మొదట టార్గెట్ అయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీని పల్లెత్తు మాట అన్నా కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన జోగి రమేశ్ ఇప్పుడు కేసుల భయంతో అనూహ్యంగా సైలెంట్ అవ్వడంతో భవిష్యత్తులో అయినా జోగి రమేష్ అజ్ఞాతాన్ని వీడతారా లేదా అనే చర్చ పెద్ద ఎత్తున నడుస్తోంది.రెండు నియోకవర్గాల మారి ఇప్పుడు సొంత నియోజకవర్గం అయిన మైలవరం వైసీపీ ఇన్చార్జ్ బాధ్యతలు కట్టబెట్టినా కూడా జోగి సైలెంట్ గానే ఉంటున్నారు. ఒక దశలో పార్టీ మారతారని ప్రచారం జరిగినా ఆయన ఖండించలేదు. అసలు మైలవరం సెగ్మెంట్లో బయట కనిపించడమే మానేశారు. జరిగింది ఏదో జరిగింది కేసులు అందరిపై నమోదు చేశారు. అలా అని సైలెంట్ గా ఉంటే ఎలా అనే చర్చ వైసీపీలో నడుస్తుంది. కేసులు పెట్టిన తరువాత బయట అడుగు పెడితే మరిన్ని ఇబ్బందులు తెచ్చి పెట్టుకోవడం ఎందుకనే భావనలో ఉన్నారట జోగి. పార్టీ తరఫున మీడియా సమావేశం పెట్టమని అడిగినా నిరాకరిస్తున్నారంట. చంద్రబాబు ఇంటిపై దాడి కేసు తన వరకు వచ్చి తన మెడకు చుట్టుకోవడం, ఆ వివాదాన్ని టీడీపీ సెంటిమెంట్‌గా తీసుకోవడంతో.. అరెస్ట్ భయంతో పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు, పార్టీ సమావేశాలకు సైతం దూరంగానే ఉంటున్నారట. అస్సలే ఓడామన్న బాధ , రెండో వైపు చుట్టుముట్టిన కేసులు ఆయన్ను పొలిటికల్గా ఆందోళనకు గురి చేస్తున్నాయట. అసలే ఇబ్బందుల్లో ఉంటే ఇప్పుడు ఎందుకు బయటకు రావడం అనుకుంటున్నారంట జోగి రమేష్. దాంతో మైలవరంనియోజకవర్గంలో జోగి కనిపించక, నడిపించే నాయకుడు లేక పార్టీ పరిస్థితి ఏంటన్న ఆందోళన క్యాడెర్లో వ్యక్తం అవుతుంది. మొత్తానికి వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా వెలుగొందిన జోగి మౌనం ఆ పార్టీ వారికే మింగుడు పడటం లేదంట

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: యువతులను ట్రాప్ చేసి.. ప్రైవేటు వీడియోలతో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యవహారంలో అరెస్టయిన మస్తాన్ సాయి భాగోతాలు హార్డ్ డిస్కుల కొద్దీ బయటపడుతున్నాయి. హీరో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని అరెస్టు చేసిన బాచుపల్లి పోలీసులు.. రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఈ రిపోర్టులో మస్తాన్ సాయి అరాచకాల చిట్టా మొత్తం బయటపెట్టారు పోలీసులు. లావణ్య ఫిర్యాదు చేసినట్టుగా ఆమెను హతమార్చేందుకు మస్తాన్ సాయి ప్లాన్ చేసినట్టుగా పోలీసులు నిర్ధారించారు. మస్తాన్ సాయి, అతడి స్నేహితుడు ఖాజాకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్టుగా రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. డ్రగ్స్ తీసుకుని ఆ మత్తులోనే లావణ్య ఇంటికి వెళ్లిన మస్తాన్ సాయి.. వివాదం సృష్టించినట్టు పేర్కొన్న పోలీసులు.. ఎన్డీపీఎస్ సెక్షన్‌ను కూడా జోడించారు.మస్తాన్ సాయి ల్యాప్‌టాప్‌లో ఉన్న లావణ్య వ్యక్తిగత వీడియోలను నటుడు రాజ్‌తరుణ్ గతంలోనే తొలగించగా.. అంతకు ముందే ఆ వీడియోలను ఇతర డివైస్‌లలోకి మస్తాన్ సాయి కాపీ చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. లావణ్యను పలుమార్లు మర్డర్ చేయడానికి మస్తాన్ సాయి యత్నించినట్టుగా విచారణలో వెల్లడైంది. లావణ్య వద్ద ఉన్న హార్డ్ డిస్క్ కోసం ఆమెను చంపేందుకు మస్తాన్ సాయి ప్లాన్ చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జనవరి 30వ తేదీన లావణ్య ఇంటికి వెళ్లి చంపేందుకు ప్రయత్నించినట్టు వెల్లడించారు.పోలీసుల దర్యాప్తులో మస్తాన్ సాయి భాగోతాలు బాగానే బయటపడ్డాయి. వీకెండ్స్‌ల్లో వీడియోలు సెల్‌ఫోన్లు, హార్డ్ డిస్కుల్లో కుప్పలు తెప్పలుగా దొరికాయి. మస్తాన్ సాయి సెల్ ఫోన్, హార్డ్ డిస్కులపై ఎఫ్ఎస్ఎల్ బృందం ఇంకా దర్యాప్తు చేస్తోంది.ఫిబ్రవరి 3వ తేదీన లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్నారు. నటుడు రాజ్‌తరుణ్ తనతో విడిపోవడానికి మస్తాన్ సాయి ప్రధాన కారణమని లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తాన్ సాయి పలువురు అమ్మాయిల వ్యక్తిగత వీడియోలు చిత్రీకరించినట్టు ఆరోపించగా.. విచారించిన పోలీసులు.. గుట్టలుగుట్టలుగా అమ్మాయిల నగ్న వీడియోలను గుర్తించారు. ఇందులో లావణ్యకు చెందిన వీడియోలు కూడా సుమారు 40 వరకు ఉన్నట్టు సమాచారం. మస్తాన్ సాయి సోదరి వివాహానికి వెళ్లిన సమయంలో లావణ్య బట్టలు మార్చుకుంటున్న సమయంలో సీక్రెట్‌గా వీడియో తీయగా.. దాన్ని అడ్డం పెట్టుకుని శారీరకంగా మానసికంగా చాలా ఇబ్బందులు పెట్టినట్టు లావణ్య ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయాన్ని రాజ్ తరుణ్‌కు కూడా చెప్పినట్టు సమాచారం. స్వయంగా సాఫ్ట్ వేర్ అయిన మస్తాన్ సాయి.. ఈ వీడియోల కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌నే క్రియేట్ చేసినట్టుగా తెలుస్తోంది. మరోవైపు.. లావణ్యతో సహా పలువురు అమ్మాయి ఈమెయిల్స్ హ్యాక్ చేసి.. వారి సీక్రెట్‌లను తెలుసుకుని.. వాటిని అడ్డం పెట్టుకుని అరాచకాలు చేసినట్టుగా తెలుస్తోంది. కాగా.. మస్తాన్ సాయి భాగోతాలు ఇంకా చాలా ఉన్నాయని.. అవన్నీ తానే స్వయంగా చెప్తానంటూ లావణ్య ఇప్పటికే స్టేట్ మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే.

మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: వ్యవసాయ సాగులో అన్నదాతలకు ఇక్కట్లు తప్పడం లేదు. సకాలంలో ఎరువులు లభించకపోవడంతో రైతులు ఆగచాట్లు పడుతున్నారు. ముఖ్యంగా వరికి ప్రస్తుత దశలో యూరియా అవసరం ఉండటంతో వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. బ్లాక్ మార్కెట్ లో అమ్మకాలకు తెర లేపారు. నల్లగొండ జిల్లాలో సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. కాని కేంద్ర ప్రభుత్వం నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా అయింది. ఇంకా 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉన్నది. దీంతో వచ్చిన యూరియా పై వ్యాపారులు కొరత సృష్టిస్తూ ధరలను పెంచారు. వరి సాగుకు యూరియా సరిపడు సరఫరా లేక వ్యాపారులు దందా సాగిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా అమ్ముతూ జేబులు నింపుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడితో రూ. 266 కు అమ్మకం చేయాలని ఆదేశాలు ఉన్నపటికీ వ్యాపారులు రూ. 330 నుంచి రూ. 350 వరకు ధరలను పెంచి జోరుగా విక్రయిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ప్రకటనలకే పరిమితమైందనే విమర్శలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ కరువై వినియోగం తగ్గిందనే రైతులు పేర్కొంటున్నారు. బిల్లులు ఎక్కడ.. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఫర్టిలైజర్ వ్యాపారులు బిల్లులు ఇవ్వకుండానే యూరియా విక్రయిస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలుకు బిల్లు తీసుకొవాలని చెబుతున్నా వ్యాపారులు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదు. రూ. 266 కు విక్రయించాల్సిన యూరియాను అధిక ధరలకు అమ్మతున్నందున వ్యాపారులు బిల్లులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. బిల్లులు ఇవ్వకుండా అధిక ధరతో జేబులు నింపుకుంటున్నారు. అధికారులు తనిఖీలు చేయనందున వ్యాపారులు ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని మిర్యాలగూడ, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల మండలాలలో ఈ ధరల దందా సాగుతుందని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా అమ్మకాల పై నిఘా పెట్టాలని రైతులు కోరుతున్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# వడ్డేపల్లి నరసింహరాములుకు సన్మానం



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన వడ్డేపల్లి నర్సింరాములును జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిపాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పతకాలు ప్రజలకు వివరించాలని అన్నాడు. ప్రతి కార్యకర్త పార్టీకి సేవలు అందించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ నాయకులు మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న), కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కొంపెల్లి రాజేందర్, పొనుగోటి రవీంద్ర చారి, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్ జిల్లా, వరంగంటి రాజ్ కుమార్, నిశాంత్, రాము వరంగల్ జిల్లా యువమోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల బస్సులు కిరాయికి ఇవ్వరాదు



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: పాఠశాల బస్సులను శుభాశుభ కార్యక్రమాలకు కిరాయికి ఇవ్వరాదని, నిబంధనలకు విరుద్ధంగా అద్దెకు ఇస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి మహ్మద్ సంధాని హెచ్చరించారు. వాహనదారులు పన్నులు కట్టాలని,కట్టని యెడల, చె కింగ్ లో వాహనం పట్టుబడితే, 200 శాతం అదనపు రుసుము కట్టాల్సి ఉంటుందని జిల్లా రవాణాశాఖ అధికారి మహ్మద్ సంధాని పేర్కొన్నారు.పాఠశాల యాజ్యమానలకు మీ పాఠశాల బస్సు స్కూల్ పిల్లలకు మాత్రమే తరలించడానికి ఉపయోగించవలెనని మరియు వాహన అన్ని పత్రాలు కలిగి ఉండాలని స్కూల్ బస్సు నడిపే డ్రైవరు కనీసం ఐదు సంవత్సరాలు హెవీడ్రైవింగ్ లైసెన్స్ అనుభవం కలిగి ఉండాలని లేనియెడల మోటార్ వాహన చట్టా ప్రకారం సీట్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మిగతా వాహనదారుల అందరికీ విజ్ఞప్తి మీరు మీ వాహన పనులు సకాలంలో చెల్లిం చాలి, మరియు అన్ని పత్రాలు కలిగి ఉండాలి లేనియెడల కేసు చేస్తే 200 శాతం అదనపు రుసుము చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు.

## మారుతి సుజుకి మొదటి ఎలక్ట్రిక్ కార్ లాంచ్

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: అద్భుతమైన 500 ప్లస్ మైలేజ్ రేంజ్ తో తమ మొదటి ఎలక్ట్రిక్ కార్ ఈ విటారాను లాంచ్ చేసిన మారుతి సుజుకి. బంజారా హిల్స్ నెక్స షో రూమ్ లో మారుతి కమర్షియల్ బిజినెస్ హెడ్ వినీత్ జైన్, రీజినల్ మేనేజర్ అమిత్ కుమార్ తో కలిసి తమ మొదటి ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఇప్పటివరకు మారుతీ లో కేవలం పెట్రోల్ సిఎన్జి వాహనాలు ఉండటమే అందరికీ తెలుసు కానీ తమ కస్టమర్ల ఆకాంక్ష మేరకు ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న తమ మొదటి ఎలక్ట్రిక్ వెహికల్ ఈ విటారాను రెండు వేరియేషన్స్ తో 500 ప్లస్ మైలేజ్ తో మార్కెట్లోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈనెల భారత మొబిలిటీ ఎక్స్ పోలో ఢిల్లీ వేదికగా ఈ కారు లాంచ్ చేసామని అన్నారు. ఈరోజు హైదరాబాదులో ఈ కార్ ను తమ కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. దేశవ్యాప్తంగా మారుతికి ఉన్న అతి పెద్ద నెట్వర్క్ కారణంగా ఈ ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్, మెయింటెనెన్స్ విషయంలో తమ కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాము సేవలు అందించనున్నామని అన్నారు. మారుతి అంటేనే అతి తక్కువ మెయింటెనెన్స్ తో నడిచే వాహనాలు అని ఇప్పటికే తమ కస్టమర్లలో మంచి పేరు ఉన్న కారణంగా ఇప్పటికే బుకింగ్స్ అధిక సంఖ్యలో వస్తున్నాయని ఈ ఎలక్ట్రిక్ వాహనాలు బుకింగ్ చేసుకునే కస్టమర్లు ఏప్రిల్ మొదటి వారం నుండి వారికి వీలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ కార్ లాంచ్ సందర్భంగా ప్రముఖ క్యాబ్ సంస్థ మొట్టమొదటిగా 28 వాహనాలు బుకింగ్ చేయడం జరిగింది అని వాటిని ఈరోజు విజయవంతంగా వారికి డెలివరీ కూడా చేస్తున్నట్టు తెలిపారు.

# నిస్సహాయ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ




రామగుండం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా ఆధ్వర్యంలో మమత, జాకీర్ అలీ సహకారంతో పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని, సుల్తానాబాద్, ప్రాంతాల్లో ఉంటున్న నలుగురు మహిళలకు కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై సోనియాతోపాటు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్. సురభి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గట్ల రమేష్, సామాజిక సేవకులు బొల్లం మధుబాబు, జక్కని శ్రీలత హాజరయ్యారు. అనంతరం ఎస్సై మాట్లాడారు. భరోసా స్వచ్ఛ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఎలాంటి ఆధారం లేని మహిళలకు నేనున్నానంటూ భరోసానిచ్చి వారి జీవన ఉపాధికి తోడ్పాటు అందించేందుకు దాతల సహకారంతో నలుగురు మహిళలకు సుమారు రూ.10 వేల విలువైన కుట్టు మిషన్లు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి నిస్సహాయులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మహిళ రక్షణ కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ కూ రావాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంది, సుజాత, పీక అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు షాక్!

- అనుమతి ఉన్న అంతస్తులకే రెగ్యులర్ విద్యుత్
- అనుమతి లేనివాటిని టెంపరరీకి మార్పు
- మూడింతలు పెరగనున్న విద్యుత్ చార్జీలు
- గ్రేటర్‌లో సుమారు 10 లక్షల కనెక్షన్లపై ప్రభావం



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: గ్రేటర్‌లో విద్యుత్ వినియోగదారులకు టీజీఎస్‌పీడీసీఎల్ పెద్ద ఎత్తున షాక్ ఇవ్వనున్నది. ఒకవైపు చార్జీలు పెంచమని చెబుతూనే.. నిబంధనల పేరుతో సరికొత్త మార్గాల్లో వినియోగదారులపై ఆర్థికభారం పడేలా చేస్తోంది. గ్రేటర్‌లో మొత్తం 62 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 52 లక్షల వరకు డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి. భవన నిర్మాణాల సమయంలో అధికారులు టెంపరరీ కనెక్షన్లు ఇచ్చి నిర్మాణం పూర్తయిన తరవాత వాటిని రెగ్యులరైజ్ చేయడం డిస్కంలో సహజంగా జరుగుతుంది. వినియోగదారులు దరఖాస్తు చేసుకోగానే మూడు రోజుల్లో ఏఈ క్షేత్రస్థాయి విచారణ జరిపి టెంపరరీ కనెక్షన్‌ను రెగ్యులరైజ్ చేస్తారు. ఈ ప్రక్రియ కూడా ప్రస్తుతం ఆలస్యంగానే జరుగుతుండగా.. తాజాగా ఎస్పీడీసీఎల్ తీసుకుంటున్న నిర్ణయం వినియోగదారులపై పెద్ద ఎత్తున ఆర్థిక భారం మోపనున్నది. గ్రేటర్‌లో మూడంతస్తుల నుంచి ముప్పై అంతస్తుల వరకు ఇండ్లు ఉన్నాయి. వీటిలో చాలా వాటికి కొన్ని ఫ్లోర్ల వరకే అనుమతులు ఉన్నాయి. ఇండ్లకు కనెక్షన్లు ఇచ్చే సమయంలో ఆక్యుపెన్సీ విషయాన్ని విద్యుత్ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల ఇప్పటికిప్పుడు ఈ భారం వినియోగదారులపై పడుతున్నది. కాగా, జీహెచ్‌ఎంసీ, మున్సిపల్ పరిధిలో ఉన్న ఇండ్లలో ఎన్నింటికీ పర్మిషన్లు ఉన్నాయి..
అందులో ఎన్ని అంతస్తులకు పర్మిషన్లు ఉన్నాయి.. ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి. అందులో ఎన్ని కనెక్షన్లు టెంపరరీగా మార్చవచ్చనే దిశగా క్షేత్రస్థాయిలో ఎస్పీడీసీఎల్ సిబ్బంది ఆరా తీస్తున్నారు. ఆక్యుపెన్సీ లేకుండా ఇచ్చిన కనెక్షన్లకు నోటీసులు ఇచ్చి వాటిని టెంపరరీలోకి మార్చడానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ప్రభావం గ్రేటర్‌లో సుమారుగా 8 నుంచి 10 లక్షల మంది విద్యుత్ వినియోగదారులపై పడనున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వీరి కనెక్షన్లు రెగ్యులర్ నుంచి టెంపరరీ కేటగిరీ మారితే యూనిట్ రేట్ పెరుగుతుంది. ప్రస్తుతం యూనిట్ ధర రూ.5 ఉండగా.. టెంపరరీలో యూనిట్ ధర రూ.11పైనే భారం పడుతుందని అంచనా.
సమ్మర్‌లో మరింత ఎక్కువ..: వేసవిలో విద్యుత్ వినియోగం పెరగనున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం డిమాండ్ విపరీతంగా పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో సాధారణంగా వచ్చే బిల్లే పెరిగితే కేటగిరీ మార్చి యూనిట్‌కు రెండు నుంచి మూడురెట్ల చార్జీ చేస్తే వినియోగదారుడి పరిస్థితి ఏంటనేది ప్రశ్న. ఈ కేటగిరీలకు సంబంధించి ఎవరైనా ప్రశ్నించాలనుకున్నా వారికి రెగ్యులరైజ్ చేసుకోమన్న సమాధానమే వస్తుందట. తమ మీటర్ టెంపరరీ కేటగిరీ నుంచి రెగ్యులరైజ్ చేయమని ఏఈ, డీఈల దగ్గరికి వెళ్తే కార్పొరేట్ ఆఫీస్ వరకు వెళ్లాల్సి వస్తుందని వినియోగదారులు అంటున్నారు. కేటగిరీ మార్పు విషయంలో గత ప్రభుత్వంలో వారం రోజుల్లోపే పనులు జరిగితే ఇప్పుడు మాత్రం మూడు నాలుగు నెలలైనా మార్చడం లేదని, తమపై బిల్లుల భారం ఎక్కువవుతున్నదని చెప్పారు. తాజాగా డిస్కం తీసుకుంటున్న నిర్ణయంతో 10 లక్షల మంది వినియోగదారులపై ఆర్థికభారం అధికంగా పడడమే కాకుండా వారికి ఈ మూడు నెలల పాటు రెగ్యులరైజ్ చేయించుకునేందుకు కూడా అధికారులు, సిబ్బంది సహకరించరన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ని బలపరుస్తూ వి. నరేందర్ రెడ్డి, గెలుపే లక్ష్యంగా. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ ఇ.ఎన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసినటువంటి ఆత్మీయ సమ్మేళనం లో, ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి,తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ భుజాల వేసుకొని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,కి బహుమతిగా ఇవ్వాలని జక్కిడి శివచరణ్ రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి వోల్లాల రవి, తదితరులు పాల్గొన్నారు..

# ఆర్బీఐ ద్రవ్య పరపతి సమీక్ష ఎఫెక్ట్..



### వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసిన స్టాక్స్..

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ఆర్బీఐ ద్రవ్య పరపతి సమీక్ష నిర్ణయం వెలువడనుండటంతోపాటు విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణతో వరుసగా రెండో రోజు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్‌లు- బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ-30 సూచీ సెన్సెక్స్ 213.12 పాయింట్ల నష్టంతో 78,058.16 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 427.29 పాయింట్లు (0.54 శాతం) పతనంతో 77,843.99 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు, ఎన్ఎస్ఈ-50లో 30 స్టాక్స్ నష్టంతో ముగియగా, నిఫ్టీ 92.95 పాయింట్లు (0.39శాతం) నష్టంతో 23,603.35 పాయింట్ల వద్ద స్థిర పడింది. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ భారీ నష్టాలతో ముగిశాయి. మరోవైపు, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్ స్టాక్స్ లాభ పడ్డాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐలు) బుధవారం నాటికి ఈక్విటీ మార్కెట్లలో రూ.1,682.83 కోట్ల విలువైన పెట్టుబడులను ఉపసంహరించారు. ఇక ద్రవ్య పరపతిపై ఆర్బీఐ ఎంపీసీ సమావేశం బుధవారం ప్రారంభమైంది. శుక్రవారం వడ్డీరేట్లపై నిర్ణయం వెలువరిం చనున్నది. 'ఇన్వెస్టర్లంతా ఆర్బీఐ ద్రవ్య పరపతి సమీక్షపై దృష్టిని కేంద్రీకరించారు. అంతర్జాతీయంగా ట్రేడ్‌వార్ నేపథ్యంలో వడ్డీరేట్లు తగ్గిస్తారన్న అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈక్విటీ మార్కెట్‌లు ఓ మోస్తరు నష్టాలతో ముగిశాయి. నెమ్మదించిన ఆర్థిక వృద్ధిరేటును ప్రోత్రహించడానికి ప్రభుత్వం వినియోగంపై దృష్టి సారించి నా బ్రాడర్ మార్కెట్‌లు ఆచితూచీ స్పందిస్తున్నాయి' అని జియో జిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్‌రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, హాంకాంగ్ మార్కెట్‌లు లాభాలతో ముగిశాయి. యూరోపియన్ యూనియన్ దేశాల్లోని స్టాక్ మార్కెట్‌లో లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇక బుధవారంఅమెరికామార్కెట్‌లు లాభాల తో స్థిర పడ్డాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌పై 0.60 శాతం వృద్ధి చెంది 75.06 డాలర్లకు చేరుకుంది.

# నేతకానిలకు 7 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ప్రతినిధి: నేతకానిలకు ప్రత్యేక గ్రూపు కేటాయించి 7 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హాలో నేతకాని టీజీ కామెర ప్రకాష్ అధ్యక్షతన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సమత సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న ఎస్సీ వర్గీకరణకు శాసన మండలి ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. నేతకానిలు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల నుండి 18 లక్షల వరకు ఉన్నారని, ఈ లెక్క తీసుకోకుండా పాత లెక్క ప్రకారం, రిజర్వేషన్ ఎలా అమలు పరుచుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిన లెక్కలలో నేతకాని కులస్తుల సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా 1,33,072 మంది ఉన్నారని, 2.55 శాతంగా ఉందని, ఇది తప్పుల తడఖ అన్నారు.




ఎస్సీ రిజర్వేషన్ 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశం మీద రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి పేగ శ్రీనివాస్, రామగుండం మహిళా అధ్యక్షురాలు కామెర పద్మ, ప్రచార కమిటీ చైర్మన్ కుమ్మరి మల్లేష్, పెద్దపల్లి జిల్లా నాయకులు మాదాసు సుధాకర్, సమత సైనిక్ దళ్ నాయకులు కుమ్మరి యువరాజ్, తదితరులు పాల్గొన్నారు.

న్న ప్రత్యేకతలు కనుమరుగు అవుతు న్నాయి. ఈ నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. పాకాల చుట్టూ ఉన్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించింది. ఈ మేరకు ఇటీవలే నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వరంగల్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో పాకాల అడవులు విస్తరించి ఉన్నాయి. ఈ అడవులను పరిరక్షించేందుకు.. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ.. తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ కమిటీని నియమించిందిఈ కమిటీలో తెలంగాణ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్, పర్యావరణ శాఖ కార్యదర్శి, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు, యూనివర్సిటీకి చెందిన జీవావరణ శాస్త్ర అధ్యాపకులు, జిల్లా కలెక్టర్, జీవ వైవిధ్య బోర్డు సభ్యులు, అటవీశాఖ డీఎఫ్ఓ, పర్యావరణ శాఖ డైరెక్టర్ కూడా ఈ కమిటీలో ఉంటారు. సెన్సిటివ్ ఎకో జోన్‌గా ప్రకటించడంతో..అధికారుల పర్యవే క్షణ పెరుగుతుంది. క్వారీయింగ్‌లను బంద్ చేయిస్తారు. ఇక్కడి వాగు ల్లో ఇసుకను చెట్లను నరికేసి పంటలు సాగుచేస్తున్నారు. వీరికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. చెట్ల నరికివేత ఇప్పటికీ కొనసాగుతోందని అంటున్నారు. ఇక పాకాల అటవీ ప్రాంతంలో వాగులు ఉన్నాయి. గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను తోడేస్తున్నారు. అలాగే జంతువుల వేట కూడా జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. పర్యాటకులను ఆకట్టుకునేం దుకు రూ.56 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. బట్టర్ ఫ్లై గార్డెన్, బోటింగ్, నైట్ క్యాంపింగ్, ట్రెక్కింగ్, వన్యప్రా ణులను వీక్షించేందుకు సఫారీని సిద్ధం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. పాకాల సరస్సు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి 190 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వరంగల్ రైల్వే స్టేషన్‌కు 45 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. పాకాల సమీపంలో ఉన్న పట్టణం నర్సంపేట. కానీ.. ఈ సరస్సు ఖానాపురం మండల పరిధిలోకి వస్తుంది. నర్సంపేట నుంచి పాకాల 10 కిలోమీటర్ల ఉంటుంది. నర్సంపేట నుంచి కొత్తగూడ వెళ్లే మార్గంలో పాకాల అడవి ఉంది. ఇక్కడి అందాలను ఆస్వాదించడానికి హైదరాబాద్ నుంచి కూడా పర్యాటకులు వస్తుంటారు.

# కుంభాభిషేకం ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: కాళేశ్వర ముక్తేశ్వర స్వామి పుణ్య క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాల రోజు వారి కార్యక్రమాల షెడ్యూల్ ను గురువారం ఆయన ప్రకటించారు. మహా కుంభాభిషేకం మహోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. స్వామి వారి తీర్థ ప్రసాదాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రతా పరమైన చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశు ధ్య ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. 42 సంవత్సరాలు తరువాత




జరుగుతున్న అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహోత్సవాలను సమన్వయంతో విజయ వంతం చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. మహోత్సవాలకు విచ్చేయు భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలు పాటించాలని ఆయన సూచించారు. చుట్టుప్రక్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన బందోబస్తు, రద్దీ నియంత్రణ, వాహనాలు పార్కింగ్ వంటి చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.



# మంథని మహనీయుల చరిత్రను చాటుదాం

### -విగ్రహాలు,వీధులకు పేర్లు, స్వాగత అర్చీలు పెట్టి గౌరవిద్దాం

మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ప్రజా ప్రతినిధులుగా, స్వాతంత్ర సమర యోధులుగా, నిజాం నవాబు పాలనపై పోరాటం చేసిన వీరులుగా తెలంగాణ ఉద్యమ కారులుగా ఉండి మంథని ప్రాంతానికి సేవ చేసి, మంథని కీర్తిని విశ్వవ్యాప్తం చేసి అమరులైన వారిని పార్టీలకు అతీతంగా పలువురు మహనీయులకు విగ్రహాలు, వారి పేర్లపై పట్టణంలోని పలు వీధులకు, రోడ్లకు నామ పలక బోర్డులు ఏర్పాటు చేసి, వారిని నిత్యం స్మరించే విధంగా మంథని మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కోరుతూ మంథని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి,స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి మంథని మాజీ ఉపసర్పంచ్, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ వినతిపత్రం అందించారు. సందర్భంగా ఇనుముల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ మేరకు చారిత్రక నేపథ్యం కలిగిన మంథని పట్టణం ఎందరో మహనీయులను ప్రజలకు అందించిన చరిత్ర ఉందని కాగా గత పాలకులు,స్థానిక సంస్థల పాలకులు ఈ ప్రాంతానికి సంభందం లేనివారిని, మంథని పట్టణానికి సేవలు చేయని వారిని, ఏనాడు ఇక్కడ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాని వారి విగ్రహాలు, పలు వీధులకు వారి పేర్లను పెట్టి ఇదే చరిత్ర అని మంథని ప్రజలపై రుద్ది అసలైన మంథని మహనీయుల చరిత్రను మరుగున పడేసిన పరిస్థితి ఇక్కడ నెలకొందని అన్నారు. ప్రస్తుతం మంథని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో మంథని పట్టణ అభివృద్ధి కోసం,సుందరీకరణ కోసం మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని పలు రోడ్లకు, వీధులకు, పలు కూడళ్ళలో మంథనికి సేవ చేసి, పట్టణ చరిత్రను విశ్వ వ్యాప్తం చేసి అమరులైన మహనీయుల చరిత్రను గుర్తు చేసుకొనే విధంగా వారి విగ్రహాలు, వారి పేర్లపై మున్సిపల్ రికార్థులలో నమోదు చేసి, మున్సిపాలిటీ నిధుల ఖర్చుతో స్వాగత ఆర్చీలు, బోర్డులు ఏర్పాటు చేయాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నట్లు అయిన తెలిపారు. అందుకు గాను మొదటగా మంథని ప్రాంతానికి అనేక ఏండ్లు ప్రాతినిధ్యం వహించి, ప్రజలు మరవని ప్రజానేతగా, అజాత శత్రువుగా పేరుగాంచిన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు చరిత్రను భావితరాలకు తెలిసే విధంగానే కాకుండా మంథని నియోజకవర్గం ప్రధాన మండలాలకు, కాళేశ్వరం, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ వంటి రాష్ట్రాలకు వెళ్లే వారికి ప్రధాన రహదారిగా ఉన్న మంథని పాత పెట్రోల్ బంక్ కూడలిలో ప్రజానేత చరిత్రను అందరూ తెలుసుకొనే విధంగా,ప్రస్తుతం నాలుగు లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో కూడిన పనులు జరుగుతున్న అట్టి కూడలిని అభివృద్ధి చేసి, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి, అసెంబ్లీ ఎదురుగా ఉన్న జాతిపిత గాంధీ విగ్రహం మాదిరిగా మహనీయుడు స్వర్గీయ శ్రీపాద రావు పెద్ద విగ్రహాన్ని పాత పెట్రోల్ బంక్ కూడలిలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంథని మున్సిపల్ పరిధిలో ఉండి ఎమ్మెల్యేగా ఎన్నికయిన స్వర్గీయ గడిపెల్లి రాములు , సిఎన్. రెడ్డి, ఎమ్మెల్సీ గా ఎన్నికైన స్వర్గీయ గీట్ల జనార్ధన్ రెడ్డి, స్వాతంత్ర సమర యోధులుగా ఉండి, నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేసిన మహనీయులు స్వర్గీయ గులుకోట శ్రీరాములు , పనకంటి కిషన్ రావు, సువర్ణ ప్రభాకర్, చొప్పకట్ల చంటయ్య, రఘునాథ్ కాచే, మురళీధర్ కాచే, తమ్మనబట్ల దామోదర్ , రాంపెల్లి కిష్టయ్య,మోతేరామ్ గారి రాజేశ్వర్ రావు,సంజీవ్ రావు,ఎలిశెట్టి సీతారామ్, అవధానుల కిష్టయ్య , దేవళ్ళ రాజేశ్వర్ రావు, ఎం. గణపతి , సి. గణపతి రావు,గట్టు రామన్న, ఎస్. నరసింహులు, వెంకట రాజన్న,నరహరి వంటి మహనీయులను గౌరవించుకోవాలన్నారు. మంథని పట్టణంలో ప్రజా ప్రతినిధులు గా ఎన్నికయిన బయ్యగారి విఠల్, ముక్కా వీర రాఘవులు, కొమురవెల్లి మహాదేవ్, దొంతుల రాజలింగయ్య ,అంబేద్కర్ నగర్ కు చెందిన వేల్పుల రాజయ్య, విశ్వ బ్రాహ్మణ వీధికి చెందిన జంబోజు రాజయ్య, పట్టాణానికి చెందిన గొబ్బూరి సత్యం రాజ్ , మాదాసి రాములు , సిలివేరి రాజయ్య , కవి తాటికొండ రాజయ్య గౌడ్ , తాటి వెంకటి , వొడ్నాల సమ్మయ్య, బోయిని శంకరయ్య , నక్క బలరామ్,తెలంగాణ అమరుడు గుండా నాగరాజు ,మంథని మాజీ వార్డుసభ్యులు వినోద్ కుమార్ జావర్ (లడ్డు బాయ్ ), ఉప్పట్ల సత్యం,సామాజికవేత్తలు అశోక్ కుమార్ నాయుడు,బాపు గౌడ్ వంటి వారి చరిత్రలు మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంథని పట్టణ మహనీయుల చరిత్రను మనం మననం చేసుకొనే విధంగా, భావి తరాలకు అందించే విధంగా చర్యలు తీసుకొని అమరులైన వారిని నిత్యం స్మరించే విధంగా పలు వీధులకు, కొత్తగా నిర్మాణం అవుతున్న రోడ్లకు వారి పేర్లు పెట్టే విధంగా మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేయాలని, అదేవిధంగా మున్సిపాలిటీ నిధులతో అవసరం ఉన్న చోట, పరిస్థితి బట్టి మంథని మహనీయుల చరిత్ర పేరిట వారు పుట్టి,పెరిగిన చోట విగ్రహాలు, వీధుల్లో, రోడ్లకు మహనీయుల పేరిట బోర్డులు, స్వాగత అర్చీలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని మంథని మహనీయుల గౌరవం పేరిట మంథని మెజారిటీ ప్రజల మనోభావాలను గౌరవించి పైన పేర్కొన్న పనులు చేపట్టాలని వినతిపత్రంలో అధికారులను కోరడం జరిగిందని ఆయన తెలిపారు.

# ప్రకృతి వైపరీత్యాలను సమయస్ఫూర్తితో ఎదుర్కోవాలి



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 06: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని ఎన్డిఅర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ ఎస్కే బెహ్రా తెలిపారు. గురువారం భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించన సందర్భాలలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై కమ్యూనిటి అవగాహన కార్యక్రమం నిర్బహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, 10వ బెటాలియన్ కమాన్డెంట్ వీవీఎస్ ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ 14వ తేదీ వరకు మండల కేంద్రాలు, పరిసర గ్రామాలు, పాఠశాలలు, పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కమ్యూనిటి అవగాహన కార్యక్రమాలు ద్వారా ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విపత్తు నివారణ, ఉరుములు, మెరుపులు, పిడుగులు, వడగండ్లు, ఈదురుగాలులు వీచినపుడు ప్రజలు భయాందోళలకు గురికాకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఎఫ్ బృందాలు నిర్వహించిన పలు డెమోలను, విపత్తులు సమయంలో తీసుకొనే చర్యల మాక్ డ్రిల్ కార్యక్రమాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో నాగరాజు, ఆర్ఐ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవం

## ఏటా పండుగలా నిర్వహించాలని ఛాంబర్ నిర్ణయం




తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీని తెలుగు సినిమా దినోత్సవంగా సెలబ్రేట్ చేయాలని, అలాగే ఛాంబర్ తరఫున ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ ఇంకా ఇతర అవార్డులు పొందిన వారందరినీ సన్మానించాలనేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా పుట్టిన రోజుగా ఇకపై గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయనున్నట్లుగా తెలుపుతూ.. ఆ రోజున ప్రతి నటీనటుడి ఇంటిపైన, అలాగే రాష్ట్రంలోని థియేటర్లపైనా జెండా ఎగురవేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. ఈ మేరకు తెలుగు సినిమా పుట్టినరోజుకు సంబంధించిన జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణకు అప్పగించినట్లు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. గురువారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రముఖులు పాల్గొని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది సింపుల్‌గా ప్రారంభించి, ప్రతి ఏడాది ఘనంగా చేయదలిచాము. తెలుగు సినిమా పుట్టుకను రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా చేయాలన్నదే మా ప్రయత్నం. తెలుగు సినిమా చరిత్ర రాబోయే తరాలకు తెలియాలనే తెలుగు సినిమా దినోత్సవం జరపుతున్నాము. వచ్చే ఏడాది నుంచి గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయటంతో పాటు.. ఆ ఏడాది ప్రతిభావంతులకు, పద్మ అవార్డ్ గ్రహీతలను సన్మానించే పరిశీలన చేస్తున్నాము. గద్దర్ అవార్డ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా ఉంది. సినిమా ఇండస్ట్రీ గురించి, వ్యక్తుల గురించి తక్కువ చేసి మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఛాంబర్ కట్టడి చేస్తూనే ఉంది. వివాదాస్పద కామెంట్స్ చేసే వారు తామెంటో కూడా చూసుకోవాలని సూచించారు. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు. తమిళ వాళ్లు మాది అని చెప్పుకునే 'కాళిదాసు' మన తెలుగు సినిమానే. హిందీ తొలి సినిమా 'ఆలం ఆరా', తెలుగు వారి 'భక్త ప్రహ్లాద', తమిళ వారి 'కాళిదాసు' ఇలా అన్నీ సినిమాల్లో ఎల్ వి ప్రసాద్ యాక్ట్ చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీకి రెండు కళ్లలా తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. సినిమా వారంతా గర్వపడే రోజు ఇదని పేర్కొన్నారు. ఫిబ్రవరి 6ను ప్రతి ఏడాది తెలుగు సినిమా దినోత్సవంగా గ్రాండ్‌గా జరపనున్నాం. 1973లో నన్ను అట్లూరి పూర్ణచంద్రరావు పరిచయం చేశారు. వారు సినిమా రిప్రజెంటేటివ్‌గా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారి ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని నటుడు మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లవ్‌యాపా అంటూ వస్తోన్న ఖుషీ కపూర్



లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉ ందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చీస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' . నేటితరం యువతీ యువకుల ప్రేమకథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు.

## చెబితే నవ్వి ఊరుకునేవాడు..

హీరోయిన్‌గా త్రిషకు ఉన్న లాంగ్విటీ ఇప్పుడున్న హీరోయిన్లలో ఎవరికీ లేదని చెప్పాలి. ఇప్పటికీ అటు సినిమాలు, ఇటు వెబ్ సిరీస్ చేస్తూ బిజీబిజీగా ఉన్నారామె. అజిత్‌తో ఆమె నటించిన 'విడాముయార్చి' సినిమా 'పట్టుదల' పేరుతో తెలుగులో విడుదల కానుంది. ఇంకా గుడ్ బ్యాడ్ అగ్లీ, విశ్వంభర, థగ్‌లైఫ్ చిత్రాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నారు త్రిష. ఇటీవల 'విడాముయార్చి' ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో ఇంటరాక్ట్ అయ్యారు త్రిష. ఈ సందర్భంగా దళపతి విజయ్ గురించి ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. 'నేనూ విజయ్ మంచి ఫ్రెండ్స్. తనో ఇంట్రావర్ట్. షాట్ అవ్వగానే ఒక్కడే ఏదో గొడ చూసుకొని, అక్కడే కుర్చీ వేసుకొని అందరికీ దూరంగా కూర్చుంటాడు. అలా కూర్చోవద్దు.. అందరితో కలిసుండాలని నేను చాలాసార్లు చెప్పాను. నవ్వి ఊరుకునేవాడు. తనకు పాలిటిక్స్‌పై ఎప్పట్నుంచో ఇంట్రస్ట్ ఉంది. అది నాకు తెలుసు. తన ఆలోచనలన్నీ భిన్నంగా ఉంటాయి. ఏదో సాధించాలనే దృక్పథంతో ఉండేవాడు. కచ్చితంగా అనుకున్నది మాత్రం సాధిస్తాడని నా నమ్మకం.' అని తెలిపింది త్రిష.




# 'వాల్తేరు వీరయ్య' ఫేమ్ బాబీ సింహా చెల్లెలు కూడా ఒక టాప్ హీరోయిన్..





'వాల్తేరు వీరయ్య' చిత్రం లో ప్రకాష్ రాజ్ తమ్ముడిగా నటించిన బాబీ సింహా గురించి సోషల్ మీడియా ని ఉపయోగించే నెటిజెన్స్ కి తెలియకుండా ఉండదు. ఎందుకంటే ఈయన నేషనల్ అవార్డు గ్రహీత, ప్రేక్షకులు ఎప్పటికీ మర్చిపోని ఎన్నో అబ్బుతమైన క్యారెక్టర్స్ చేశాడు. పాన్ ఇండియా లెవెల్ లో క్యారక్టర్ ఆర్టిస్టుగా విపరీతమైన డిమాండ్ ఉన్న నటులలో ఒకడు. ఈయన ఒక సినిమాలో ఉంటే ఆ సినిమాకే కొత్త బలం వస్తుంది. తెలుగు లో ఇప్పటి వరకు ఈయన 'వాల్తేరు వీరయ్య', 'డిస్కో రాజా', 'సలార్' వంటి చిత్రాలు చేశాడు. ఈ మూడు సినిమాల ఫలితాలేంటో మనకి తెలుసు. అదే విధంగా తమిళం లో ఈయన ప్రధాన పాత్ర పోషించిన 'జిగార్తాండ' చిత్రాన్ని తెలుగు లో మన వరుణ్ తేజ్ 'గద్దల కొండ గణేష్' గా రీమేక్ చేసి సూపర్ హిట్ ని అందుకున్నాడు. ఈ సినిమాకే ఆయన నేషనల్ అవార్డు అందుకుంది. ఇదంతా పక్కన పెడితే బాబీ సింహా సోదరి కూడా సౌత్ లో పలు సినిమాల్లో హీరోయిన్ గా చేసిందని, ప్రస్తుతం ఆమె తమిళం లో మంచి డిమాండ్ ఉన్న ఆర్టిస్ట్ అనే విషయం మీకు ఎవరికైనా తెలుసా..?, ఆమె పేరు రేష్మ పసుపులేటి. ఈమె బాబీ సింహా కి కజిన్ సిస్టర్ అవుతుంది. తెలుగులో చేసిన సినిమాలు చాలా తక్కువే, కానీ తమిళంలో ఈమె సినిమాలు, సీరియల్స్ ద్వారా మంచి క్రేజ్ ని సంపాదించింది. తెలుగు లో ఈమె ఆనంద్ దేవరకొండ హీరో గా నటించిన హైవే అనే చిత్రంలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాతో పాటు తెలుగు లో ఆమె రెండు వెబ్ సిరీస్ లు కూడా చేసింది. రేష్మ కేవలం తన అన్నయ్య పేరు చెప్పుకొని ఇండస్ట్రీ లోకి ఎదగాలనే ఉద్దేశ్యంతో రాలేదు. తన టాలెంట్ ని నిరూపించుకొనే సినిమాల్లో అవకాశాలు సంపాదించింది. తమిళ బిగ్ బాస్ రియాలిటీ షోలో ఈమె ఒక కంటెస్టెంట్ గా పాల్గొని సంచలనం సృష్టించింది. ఆ తర్వాత ఈమె ఏకంగా 20 టీవీ సీరియల్స్ లో హీరోయిన్ గా, విలన్ గా ఇలా ఎన్నో విలక్షణమైన పాత్రలు పోషించి సెన్సేషన్ సృష్టించింది. చూసేందుకు హాట్ హీరోయిన్స్ కి ఏమాత్రం తీసిపోని ఈమె, కేవలం అందాల ఆరబోతల పరిమితం కాకుండా, తన అన్నయ్య లాగానే నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు పోషిస్తూ విలక్షణ నటిగా మంచి గుర్తింపుని తెచ్చుకుంది. తెలుగులో కూడా ఈమెకు అవకాశాలు

# ఆర్‌సీ16 సెట్స్‌లో కూతురితో రాంచరణ్..



టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్ట్ చేస్తున్న ఆర్‌సీ 16 షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ మూడో షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగనుందని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ షూట్ లొకేషన్ ఫొటో ఒకటి నెట్టింట షేర్ చేశాడు. ఆర్‌సీ 16 సెట్స్‌లో కూతురు క్లింకారాను ఎత్తుకున్న స్టిల్ షేర్ చేస్తూ.. మై లిటిల్ క్యూట్ గెస్ట్ అంటూ క్యాప్షన్ పెట్టాడు. ఈ లొకేషన్ ఎక్కడనేది పక్కన పెడితే తండ్రీకూతుళ్ల ఫొటోను చూసి ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. లొకేషన్ చూసిన అభిమానులు రంగస్థలం మేనియా రిపీట్ కాబోతుందంటూ కామెంట్లు పెడుతున్నారు. బుచ్చిబాబు టీం ఈ చిత్రానికి PEDDI అనే టైటిల్‌ను ఫిక్స్ చేసిందని తెలుస్తుండగా.. దీనిపై త్వరలోనే అధికారికంగా టైటిల్ అనౌన్స్‌మెంట్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జాన్వీకపూర్ దేవర తర్వాత తెలుగులో నటిస్తోన్న రెండో సినిమా ఇది. ఆర్‌సీ 16 షూటింగ్‌ను జులై వరకు పూర్తి చేసి.. దసరా లేదా డిసెంబర్ మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీకి తంగలాన్ ఫేం ఏగన్ ఏకాంబరం కాస్ట్యూమ్ డిజైనర్ పనిచేస్తున్నాడు. ఈ మూవీని సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు. రాంచరణ్ మరోవైపు సుకుమార్ డైరెక్షన్‌లో ఆర్‌సీ 17 ప్రాజెక్ట్ కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతానికి అభిమానులు, మూవీ లవర్స్ ఫోకస్ అంతా బుచ్చి బాబు డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపైనే ఉంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.